## చలో నందివనపర్తికి తరలిరండి



ప్రజాపక్షం/యాచారం : చలో నందివనపర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలమహానాడు యాచారం మండల అధ్యక్షులు మండలి గోపాల్ తెలిపారు. శనివారం అయ్యవారిగూడ గ్రామంలో కరపత్రాన్ని అవిష్కరించారు. అయన మాట్లాడుతూ బడుగు బలహిన వర్గాల అశాజ్యోతి పిడిత జన బాంధవుడు అంబెద్కరు జయంతి ఉత్సవాలు, జై భీంయూత్ యూత్ ఎడ్యుకేషన్ ఎర్పడి 25 సంవత్సరాలు పూర్తి అయినందున సిల్వర్ జూబ్లి ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు.

## చర్లగూడలో అంబేద్కర్ జయంతికి ఏర్పాట్లు



ప్రజాపక్షం/షాబాద్ : ఈ నెల 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నేటి నుండి చర్లగూడలో నిర్వహించేందుకు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు చొక్కంపేట్ అంజనేయులు మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు అందరు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంబేద్కర్ స ంఘం నాయకులు రాములు, రాజు, ప్రభాకర్,వెంకటేష్, శ్రీనివాస్, వసంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సమస్యల సాధనకు కృషి

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్: రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభ సిపిఐ కార్యాలయంలో ఏఆర్ దేవరాజ్ భవన్ రాజేంద్రనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యలపైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడుతానని నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినటువంటి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష్యులు కే రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి రాక

ప్రజాపక్షం/యాచారం : నేడు యాచారం మండలానికి ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి రానున్నారని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మ తెలిపారు. శనివారం యాచారం మండల కేంద్రంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మల్కిజ్‌గూడ లో అభివృద్ధి పనులు,నందివనపర్తిలో ఓంకారేశ్వర అలయంలో ప్రత్యేక పూజలు, జ్యోతి యూత్ అసోషియేషన్ వ్యవస్థాపకులు సంగేం సత్తయ్య విగ్రహ అవిష్కరణ, ధర్మన్నగూడలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల కు చేందిన అధికారులు సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీలక్ష్మి వెంకటేశ్వర రథోత్సవం





ప్రజాపక్షం/షాద్‌నగర్: భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి రథోత్స కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం ఉదయం జానంపేటలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి షాద్‌నగర్ మున్సిపల్ పుర వీధుల గుండా స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. జానంపేటతోపాటు వివిధ కాలనీల నుండి భక్తులు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా పెద్ద సంఖ్యలో దేవాలయం వద్దకు చేరుకొని స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం సమయంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు నిర్వాహకులు సైతం అన్ని ఏర్పాట్లు చేశారు. కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న ఈ దేవాలయంలో భక్తుల సందడి ఎక్కువగానే పెరిగిపోయిందని చెప్పవచ్చు. వివిధ కాలనీల భక్తులతోపాటు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దాతలు సైతం ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆలయ పూజారులు కొరుతున్నారు. స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయాన్ని ఈ స్థాయిలో అభివృద్ధి చేశారు అంటే కేవలం బక్కని నర్సింలుకే సాధ్యమైందని గుర్తు చేశారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అంధించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలో ఉన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన సహాయ సహకారాలు అంధించేందుకు తాను ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్లు, నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో ఎమ్మెల్సీ కవిత పూజలు

ప్రజాపక్షం/సరూర్‌నగర్: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే పలు భక్తులు పెద్ద సంఖ్యల్లో పోటెత్తారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిధిగా హాజరై ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ లావణ్య, మాజీ ఛైర్మన్ చేగోని సుదర్శన్‌గౌడ్, మాజీ డైరెక్టర్‌లు మదు సాగర్, కళ్యాణ్ చక్రవర్తి, ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## జనగణనతో పాటు కుల గణన చేయాల్సిందే

### బిసి హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : దేశంలో జనగణనతో పాటు కుల గణన చేయాలంటూ బిసి హక్కులసాధనసమితికేంద్రప్రభుత్వాన్ని కోరింది. శనివారం బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వృత్తి సంఘాల నాయకులుతమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. నాయీ బ్రాహ్మణ సం ఘం రాష్ట్ర కార్యదర్శి రసమల్ల బాలకృష్ణ, వంశీరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి, బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ హరి, రాష్ట్ర గీత పనివార్ల సంఘ నాయకులు కట్ట ఈశ్వరయ్య, బిసి ఫ్రంట్ చైర్మన్ బొంగు వెంకటేష్, చిక్కుల పద్మ, దండు నిరంజన్, శ్రీను, జి.కృష్ణ, బి.వెంకటేష్, రాములు, మల్లేష్ తదితరులు మాట్లాడారు. కుల గణన లెక్కలు తీస్తే కులతత్వం పెరుగుతుందని,కుల గణన చేస్తే రిజర్వేషన్లపై డిమాండ్ పెరుగుతుందని కేంద్రం తప్పుడు ప్రచారం చేస్తోందని, కుల గణనపై ఒక కమిషన్ వేయాలని, కుల గణన చేయక పోవటం వల్ల బిసిలు గత 77 ఏళ్ల నుండి వెనుక బడ్డారని పేర్కొన్నారు. ఎస్సీలు, ఎస్టీలు రిజర్వేషన్ కులగణనను ఏకగ్రీవ తీర్మానాన్ని పార్లమెంటులో చేయించుకొన్నారని, కులగణనపై పార్లమెంటులో మొట్ట మొదటి సారి 2010లో ఏకగ్రీవ తీర్మానం చేసారన్నారు. 90 శాతం బిసిల జనాభా ఉన్న దేశంలో కేవలం పది శాతం మాత్రమే ఉన్న అగ్రవర్ణాలు ఆధిపత్యం చేస్తున్నారని, దేశంలో ఆర్థిక దోపిడి విపరీతంగా పెరిగి పోయిందని, సాంఘీక న్యాయం, ఆర్థిక సమానత్వం, ఆత్మ గౌరవంపై బిసిలందరూ సమిష్టి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పారిశ్రామిక వేత్త అయిన ఆదానికి రూ.16 లక్షల కోట్లు రుణ మాఫీ చేసి కేంద్ర ప్రభుత్వం రుణ విముక్తి చేసిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కులగణన జరపేందుకు అగ్రవర్ణాలు, అధికార పార్టీ కుటిల పన్నాగాలతో ఆటకాలు కల్పిస్తున్నారన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాపక్షం/ గండిపేట : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా 2వ మహాసభ రాజేందర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం. ఏ.ఆర్.దేవరాజ్ భవన్ లో శనివారం జరిగినది. ముఖ్య అతిథులుగా మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్రన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఏసురత్నం హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. మాహసభకు ముందు ఏఐటీయుసీ జండా ఆవిష్కరణ కామ్రేడ్స్ యేసురత్నం ఆవిష్కరించారు. రెండో మహాసభలో అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కే రామస్వామి, ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, కే.నరసింహారెడ్డి, తోపాటు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత మదిలేటి వహించారు. ఇదిలా ఉండగా రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులు సక్కు నాయక్, ఉపాధ్యక్షులు టి ఆనంద్ కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మదిలేటి, ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పరమేష్, సహాయ కార్యదర్శి సంజీవ ,సంతోష, జిల్లా కార్యవర్గం 9 మందితో ఎన్నికయ్యారన్నారు.

## కులవృత్తితోనే ఉపాధి సాధ్యం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: కుల వృత్తితోనే ఉపాధి సాధ్యమని విఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరి గూడ గ్రామంలో దళితులకు విఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హజరై ఉచితంగా డప్పులను పంఫిణీ చేశారు.చైర్మన్ మాట్లాడుతూ నేడు మారుతున్నా సమాజంలో వృత్తిలో నైపుణ్యం ఉన్నా కులవృత్తులనేవి కనుమరుగు కావటం వల్ల పేద కుటుంబాల వారు ఉపాధి కరువై దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారనిపేర్కోన్నారు. ఉచిత డప్పుల పంపకాన్ని సద్వినియోగం చేసుకోని దళితులందరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.మానవ సేవయే మాదవ సేవా అంటూ కనుమరుగవుతున్నా కుల వృత్తికి పురుడు పోయాటానికి ముందుకు వచ్చి గ్రామంలో దళితులకు ఉచితంగా డప్పులు పంపిణి చేసిన చైర్మన్‌ను దళితులు,నాయకులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు బోసుపల్లి ప్రతాఫ్, కె భాస్కర్, బోడ కృష్ణ, బండమీది కృష్ణ, నర్కుడ మహేందర్, మహేశ్ పాల్గోన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరికి 'అల్లూరి' అవార్డు



ప్రజాపక్షం/హైదరాబాద్ : నవభారత్ నిర్మాణ సంఘం పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వరకాల యాదగిరికి అల్లూరి సీతారామరాజు స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. రవీంద్రభారతిలో శనివారం సాయంత్రం ఏర్పాటైన కార్యక్రమంలో పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి చేతుల మీదుగా యాదగిరిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక. నగదు పురస్కారంతో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళ రిటైర్డ్ మేజర్ జనరల్ ఎం. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడున్నర దశాబ్దాలుగా తెలుగు జర్నలిజం రంగంలో యాదగిరి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినట్టు పాలడుగు నాగయ్య కలాపీఠం.. నవభారత్ నిర్మాణ సంఘం ప్రతినిధులు తెలిపారు. విశ్వావసు ఉగాది వేడుకల సందర్భంగా తేటతెనుగు తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. కవి తుమ్మ జనార్ధన్ పాలడుగు నాగయ్య స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ ఎన్ కరుణాకర్ రెడ్డి, ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి, నవభారత నిర్మాణ సంఘం అధ్యక్షులు సూరే పల్లి రవికుమార్, పాలడుగు కళాపీఠం అధ్యక్షురాలు , పాలడుగు సరోజినీ దేవి, అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ..తెలంగాణ రాష్ట్రపద్మశాలి సంఘం నాయకులు దొంతు ఆనందం కర్నాటి వేణుగోపాల్.. సచివాలయం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తీరం దాసు యాదగిరి.. విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రతినిధి శ్రీరామదాసు సత్యనారాయణ.. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కవులకు రచయితలకు జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని అందించి ఘనంగా సన్మానించారు.


## విలువలతో కూడిన జర్నలిజం చేస్తేనే సమాజంలో గుర్తింపు

### సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ



ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: విలువలతో కూడిన జర్నలిజం చేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు రావడంతో పాటు గౌరవం లభిస్తుందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024—2025సంబంధించి తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు వందమంది జర్నలిస్టులకు ఉగాది పురస్కారా ఆవార్డులను అందజేశారు. షాద్‌నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టులు ఎండి.ఖాజాపాషా (కెపి), మిద్దెల సత్యనారాయణ గౌడ్‌లకు బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో 2024—2025 ఏడాదికి గాను ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కార ఆవార్డు తోపాటు నగదు పురస్కారాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎన్వీ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు భాషా, విజయ పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే వార్తలపై పట్టు లభిస్తుందని వివరించారు. సంఘటన స్థలం వద్దకు చేరుకొని వార్తలు సేకరిస్తేనే నిజమైన విషయాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. సోషల్ మీడియా వచ్చాకే మీడియాకు విలువలు తగ్గాయని, నిజాలకంటే ఆసత్య వార్తలనే ఎక్కువగా చూపిస్తున్నారంటే ఏ స్థాయికి విలువలు దిగజారుతున్నాయో అర్థమవుతున్నాయని వివరించారు. తాను కూడా ఒక జర్నలిస్టుగా పని చేశానని, అప్పట్లో మీడియాకు ఎంతో విలువ ఉండేదని, కాల క్రమేనా విలువలు తగ్గడంతోపాటు గౌరవం లేకుండా పోతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియా రావడంతో వాస్తవాలు తెలుకోకుండానే వార్తలు బ్రేకింగ్ న్యూస్ అంటూ ప్రచారం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో జర్నలిజం అనేక విమర్శలు ఎదుర్కొంటుందని, వాటిని ఆదిగమించేందుకు కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల మద్య ఐక్యత లేకపోవడం, సంఘాలు పెరగడం వీటికి దారి తీసుకుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి ఒకే సంఘాన్ని ఏర్పాటు చేసి అందరికి గుర్తింపు కార్డులు చేసి సమస్యలపై ముక్తకంఠంతో పోరాడితే సాధించలేనిది ఏమి ఉండదని పేర్కొన్నారు. వార్తలు వ్రాసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఇతరులకు ఇబ్బందులు కలిగించకుడదని గుర్తు చేశారు. ఉత్తమ పురస్కార ఆవార్డును అందుకోవడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉత్తమ జర్నలిస్టులు ఖాజాపాషా (కెపి), మిద్దెల సత్యనారాయణ గౌడ్‌లు పేర్కొన్నారు.

## సర్వత్రా మిన్నంటిన హనుమాన్ విజయోత్సవ సంబురాలు



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్: హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని కర్మన్‌ఘాట్, సాహెబ్ నగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలను సంబురాలుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ జయంతి పురస్కరించుకొని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో పలు కార్యాలయంలో పాల్గొన్నారు. టీకేఆర్ కమాన్ రోడ్డులో గుర్రం చంద్రశేఖర్, కోటగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మధుయాష్కీ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దేరంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆటో నగర్‌లో...**

ఆటోనగర్‌లోని ఇటుక, ఇసుక లారీల అడ్డ వద్ద నరసింహ గౌడ్, జగదీష్, కిషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను మధుయాష్కీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సాహెబ్ నగర్‌లో...**

హనుమాన్ జయంతి సందర్భంగా బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్‌లో శ్రీ త్రినేత్ర అంజనేయ స్వామి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక దర్శించుకుని పూజలు నిర్వహించారు. హనుమాన్ వారి అశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళికృష్ణ, మధు, పార్టీ నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**హయత్ నగర్‌లో....**

హనుమాన్ జయంతి సందర్భంగా హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయ యాత్రను విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ నుండి వీరహనుమాన్ విజయయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్, చంపాపేట్ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

**హనుమంతుడికి పాలభిషేకం**

ఎల్‌బి నగర్: హనుమాన్ జయంతి సందర్భంగా బిఎన్ రెడ్డి నగర్ సాహెబ్ నగర్‌లో అభయ అంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహ ఫౌండర్ కొత్త శ్రీధర్ గౌడ్, అంబిక దంపతులు శనివారం హనుమాన్ జయంతిని పురష్కరించుకొని హనుమాన్ విగ్రహానికి పాలభి అభిషేకం నిర్వహించారు. విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభయ అజంనేయ స్వామి కమిటీ సభ్యులు కొత్త రవీందర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, వికాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/షాద్‌నగర్: వీరాంజనేయుడు ఆత్మ విశ్వాసానికి, బలానికి, భక్తికి ప్రతీక అని మాజీ శాసన సభ్యులు వై.అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జానంపేటలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు శ్రీరామచంద్రుడుపై అమితమైన భక్తిని చూసి దేవదేవుని మెప్పించిన ఘనుడని, భగవంతుడైన శ్రీరామచంద్రుడికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప భక్తిని చాటరని వివరించారు. సంజీవ పర్వతాన్ని తీసుకురావడం, సీతమ్మ కోసం సముద్రాలను దాటడం ఎంతో భక్తిని, అభిమానాన్ని చాటే కార్యక్రమాలను చేపట్టి రామాయణంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంసాధించుకున్న దేవుడు హనుమంతుడని పేర్కొన్నారు. హనుమంతుడు లేని గ్రామం లేదని, నానుడి ఉందని శ్రీ హనుమంతుడు పూజించిన వారికి సకల శుభాలు, లాభాలు కలుగుతాయని చెప్పారు. హనుమంతుని జీవన విధానం మనందరికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ ఎంఎస్ నటరాజన్, నేతలు పల్లి శేఖర్, బచ్చలి నర్సింలు, ఒగ్గు కిశోర్, నందిగామ శ్రీనివాస్, అంచరాజు, చిన్న యాదగిరి, చెర్కు శివ, సుశాంత్, జమాల్‌ఖాన్, రామకృష్ణ, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సరూర్‌నగర్: శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీకి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. అదివారం ఆర్‌కెపురం డివిజన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పాలకమండలి ఛైర్మన్ తలాటి రమేష్ నేత, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రసన్నాంజనేయ స్వామి ఎంతో మహిమగల దేవుడు అన్నారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకమండలి సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన నియమితులైన దేవాలయ ఛైర్మన్ తలాటి రమేష్‌నేత, పాలకమండలి సభ్యులు బొడ్డుపల్లి మహేందర్, సాయికుమార్, ఉమామహేశ్వరి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌గుప్త, సుజాత, సురేందర్‌రావు, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి , సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ, శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్‌నేత, నాయకులు సురేష్, బండి మదుసూదన్‌రావు, ధన్‌రాజ్‌గౌడ్, లింగస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌వి నగర్ కాలనీ ప్రధాన రహదారి సాయి గ్రాండ్ మినీ కన్వెన్షన్ హాలు అధినేత ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ఏర్పాటు చేసిన చలివేంద్రం(వాటర్ చిల్లర్)ను స్థానిక మాజీ కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతి వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, పైళ్ల మల్లారెడ్డి, బాల్‌రాజ్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వసతులు ఏర్పాటుకు ఈటలకు వినతిపత్రం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలని శామీర్‌పేట మండల బిజెపి సెక్రటరి రాయి శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు రాయగిరి మురళిలు అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు జిల్లా బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్‌తో కలిసి పాఠశాల సమస్యలపై నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, డయాస్‌షెడ్, కంప్యూటర్ గది, తాగునీరు తదితర వసతులు కల్పించాలని ఎంపి ఈటలను కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణముదిరాజ్, కలికోట మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు

**ప్రజాపక్షం/బోడుప్పల్:** ఫీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. విస్తరణలో భాగంగా పలు విద్యుత్ స్తంభాలను తొలగించడం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల రీప్లేస్మెంట్ పనులను సంబంధిత అధికారుల సమక్షంలో పర్యవేక్షించా రు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో నత్తనడక నడిచిన రోడ్డు విస్తరణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో శరవేగంగా చురుకుగా సాగుతున్నాయని, ఫీర్జాదిగూడ, పర్వతాపూర్ ప్రజల సౌకర్యార్థం వర్షాకా లం రాకముందే పనులు పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు తుంగతుర్తి రవి ఆదేశించారు. అలాగే తాటి చెట్ల తొలిగింపునకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఇ లింగయ్య, ఎఇ సత్యనారాయణ రెడ్డి, లైన్‌మెన్ భాస్కర్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జన సన్నాహక సభకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మున్నూరుకాపుల సింహాగర్జన సన్నాహక సమావేశానికి మున్నూరుకాపు కులసోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని మేడ్చల్ జిల్లా మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్‌పటేల్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ మె నెలలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సింహాగర్జన సభకు మున్నూరుకాపులు భారీ సంఖ్యలో హజరు కావాలని కోరారు. హైద్రాబాద్ లోని జలవిహార్‌లో నేడు (ఆదివారం) ఉదయం 10 గంటలకు నిర్వహించే సింహాగర్జన సభకు నియోజకవర్గ, జిల్లా , మండల, గ్రామ సంఘాల అధ్యక్షులు తప్పకుండా హజరుకావాలని కోరారు. మున్నూరుకాపుల హక్కుల సాధనకు నిర్వహించే సింహాగర్జన సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా మల్లేశం

**ప్రజాపక్షం/బంట్వారం:** వికారాబాద్ ఎన్నెపల్లి బిఆర్ఎస్ భవనంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అట్టి కార్యక్రమాని జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ హజరయ్యారు. కార్యక్రమంలో బాగంగా బంట్వారం మండల నాయకుల,కార్యకర్తల అభిప్రాయం మేరకు మర్పల్లి మార్కెట్ కమిటి అధ్యక్షులు దుర్గంచేర్వు మల్లేశం ను మండల పార్టీ అధ్యక్షులుగా ఉపధ్యక్షులుగా అశోక్, కార్య నిర్వహక అధ్యక్షులుగా అల్లపూరం శ్రీనివాస్, జనరల్ సెక్రటరిగా ఖాజాపాషను, యువజన విబాగం అ దధ్యక్షులుగా చంద్రశేకర్ రెడ్డి నియమించారు.

# ఆదర్శ జిల్లాగా రూపుదిద్దడమే లక్ష్యం

## స్పీకర్ గడ్డం ప్రసాద్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ధారూర్, కోట్‌పల్లి మండల కేంద్రాలలో ఆయా గ్రామాలలో దాదాపు 173 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ధారూర్ ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణాల నమూన ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ ల, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కోట్‌పల్లి మండల నుంచి మద్గూల్‌తాండ వరకు 50 లక్షలతో బిటి రోడ్డు, ధరూర్ మండల పరిధిలోని గురుదోట్ల నుంచి తాండవరకు 3కోట్ల 20 లక్షలు, మైలారం నుంచి మైలారం తాండ వరకు 2 కోట్ల 40 లక్షలతో పనులకు శ్రీకారం చుట్టారు. కాగా వికారాబాద్ నుంచి పరిగి మద్గుల్ చిట్టెంపల్లి వరకు 77 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పని చేస్తున్నానన్నారు. గడిచిన పదేళ్ల పాలనలో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆరోపించారు. కొత్త నిర్మాణాలు చేపట్టలేదని అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. గత సంవత్సరంలో నే 270 కోట్ల రూపాయలు వచ్చాయని వాటితో పనులు కూడా సాగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనలో తాండలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని రోడ్లుకూడా సరిగ్గాలేని పరిస్థితి ఉండేదన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్టీఏ నెంబర్ జాఫర్, హౌసింగ్ ఇఇ కృష్ణయ్యలతో పాటు ఆయా శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

**అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు**

**ధారూర్ :** అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి కలను నెరవేరుస్తామని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ధారూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం దగ్గర ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండలంలోని గురుదోట్ల నుండి శేరిగడ్డ తండా,మైలారం నుంచి మైలారం కొత్త తండా వరకు ఎస్టీ ఎస్ ఎఫ్ నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ..ఆర్ అండ్ బి నిధులతో నాగారం నుంచి వికారాబాద్ వరకు 90కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజా రవాణా సౌకర్యార్థం ఎన్ని నిధులైన వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపడుతామని అన్నారు. గ్రామాలలో అవసరాలమేరకు సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ జాఫర్, హౌజింగ్ ఇఇ కృష్ణయ్య, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీధర్ రెడ్డి, తహశీల్దారు సాజిదా బేగం, ఎంపిడిఒ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



**గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణ సౌకర్యం**

**కోట్‌పల్లిలో:** గ్రామీణ ప్రాంతాలకు మేరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మద్గుల్ తాండా, బార్వాద్ తాండాలకు రూ. కోటి 50లక్షలతో బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ... గ్రామీణ ప్రాంతాలకు సులువుగా ఉండేందుకు రవాణ సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలను కూడా అందించ డం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలులోకి తెచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లిశంకర్ డిమాండ్ చేసారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్రం ఇకనైనా స్వస్తి పలకాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, పార్టీ మూడు చింతలపల్లి మండల కార్యదర్శి తపెట్ట రాములు గౌడ్, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్, కాప్రా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోదాసి జయమ్మ, ఎఐటియుసి కాప్రా మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, బికెఎం మండల అధ్యక్షుడు కోదాసు గంగారాం, కీసర మండల సహాయ కార్యదర్శి వి.రవినాయక్, మహిళా సమాఖ్య నాయకురాలు సిహెచ్ మాధవి, డి.మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## చందు మృతి వామపక్ష పోరాటాలకు తీరని లోటు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** కామ్రేడ్ చందు మృతి ఘట్‌కేసర్ మున్సి పాలిటీ, పోచారం మున్సిపాలిటీ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడన, పేదల పక్షాన పనిచేసిన లొట్టి చందు అని వివిధ రాజకీయ పక్షాల నేతలు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ తెలిపిన వివరాలు ప్రకారం



తన కుమారుడు లొట్టి చందు (23) గత రెండు రోజుల క్రితం జరిగిన రైలు ప్రమాదం కారణంగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ శనివారం ఉదయం ఆసుపత్రిలో మరణించారని తెలిపారు. అనంతరం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ కెవెల్ మహేంద్రనగర్‌లోని నివాసం వద్ద లోట్టి చందు పార్థివ దేహం ఉంచగా పలువురు రాజకీయ ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు. చందుపైన పార్టీ ఎర్ర జెండాను కప్పడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి సాయిలు, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జి. దామోదర్ రెడ్డి, ఉమా మహేష్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ లోట్టి చందు విద్యార్థి దశలోనే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొనే వాడని వారు గుర్తుచేశారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్)లో మండల సహాయ కార్యదర్శిగా కొనసాగుతూ ఉన్నాడన్నారు. చందు మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ శంకర్ రావు, శంకర్, హరినాథ్‌రావు, స్వామి, వెంకట్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి సత్య ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కర్రె రాజేష్, సిపిఐ జిల్లా నాయకురాలు సవిత, శ్రీనివాస్, ప్రమీల, మాధవి, పలువురు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పోటీతత్వంతో లక్ష్యాన్ని చేరుకోవాలి





**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** విద్యార్థినీ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను చేరుకొనేందుకు ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ పొందుతూ పోటీతత్వంతో ముందుకు వెళ్లాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యుడు కె.పి, వివేకానంద సూచించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థశనివారం సుచిత్ర ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య అకాడమి టెస్ట్ ప్రిపరేషన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల సిఈఓ, డైరెక్టర్ సుష్మా బొప్పన మాట్లాడుతూ సుశిక్షితులైన అధ్యాపక బృందాలతో ఐఐటి, జెఈఈ, నీట్‌లాంటి పోటీ పరీక్షల్లో సరి కొత్త ప్రణాళికలతో కూడిన ఉత్తమ శిక్షణ అందించే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నామన్నారు. నాలుగు దశాద్దాల అనుభవాలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరేలా తీర్చి దిద్దేందుకు ఎలాంటి మానసిక ఒత్తిళ్ళకు గురి కానటువంటి సరైన వాతావరణాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఇన్ఫినిటీ లెర్న్ వ్యవస్థాపక సిఈఓ ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుత విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులతో పాటు పోటీ పరీక్షలకు ఏఐ ఆధారిత అభ్యాస సాధనాలు, సమగ్ర పరీక్షా సిరీస్‌లు, ప్రాక్టీస్ ప్రయోగశాలతో ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

## రాజ్యాంగంపై చైతన్యాన్ని తీసుకురావడానికే

# ‘జై బాపు—జై భీమ్—జై సంవిధాన్’ కార్యక్రమం







**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** రాజ్యాంగం పై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమమని రాష్ట్ర కాంగ్రెస్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తొమ్మిదవ రోజు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని 27, 28, 29, 30 డివిజన్‌లలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. ముందుగా నిజాంపేటలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం ‘జై బాపు—జై భీమ్—జై సంవిధాన్’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రాజ్యాంగం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నామని తెలిపా రు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను, స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియజేస్తూ చైతన్యపర్చడమే కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు. దేశంలో బిజెపి ఏ విధంగా రాజ్యాంగా న్ని అవమాన పరుస్తూ కించపర్చడమే కాకుండా వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. అప్రజాస్వామిక నిర్ణయాలతో బిజెపి ప్రజా వ్యవతిరేక విధానాలకు ప్రజలు విసిగివేసారిపోతున్నారని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్ చేసిన త్యాగాలను వివరిస్తూ ప్రజల్లో మరింతగా చైతన్యం తీసుకురావాలని అందుకోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాడ వాడలా తిరగాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలను జీవన్ రెడ్డి, హరియా నాయక్, రాజిరెడ్డి, ఇందిరా, జ్యోతి, వాసు, మదుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**పోచారంలో :** రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఎఐసిసి, పిసిసి పిలుపు మేరకు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జైమ్,జై సంవిధాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్, బద్రి హేమంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటిక్యాల కృష్ణారెడ్డి, టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్, అధ్యక్షులు ఎర్ర మాధవి, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, ఓబిసి కన్వీనర్ నాగరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద కుబేరుల కోసం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర**
**పాదయాత్రంలో ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి**

పెద్దేముల్‌లో: దేశంలోని పెద్ద కుబేరుల కోసం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని, బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికోట్టాలని తాండూరు ఎంఎల్‌ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పెద్దేముల్ మండల పరిధి తట్టేపల్లి, ఓమ్లానాయక్ తాండ, జయంరాం తాండ తదితర గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ రాజ్యంగ పరిరక్షణ యాత్రలలో ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తట్టేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు సమర్పించిన ఎంఎల్ఏ ప్రోగ్రా ఇంచార్జీ ఫహిం ఖురేసి రాజిరెడ్డిలతో పాటు మండల నాయకులతో కలసి గ్రామంలో సంవిధాన్ అభియాన్ యాత్రను ప్రారంభించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం నాయకులతో కలసి ఎంఎల్ఏ ప్రతిజ్ఞా చేయించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టసభ వేధికగా రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అవమానించడంతో పాటు రాజ్యంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతుందని విమర్శించారు. బిజేపి ప్రభుత్వ పన్నుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన బిఆర్ అంబేద్కర్, బాపు రాజ్యంగం గొప్పతనాన్ని తెలియజేస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీఅధినేత రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ యాత్ర ద్వారా గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. పదేళ్ళ అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం దేశ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ ఉన్న ప్రజలను రెచ్చగొట్టి విడ గొట్టుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్‌లు అంజయ్య, పట్లోళ బాల్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మహిళి అధ్యక్షురాలు శోభరాణి, సీనియర్ నాయకులు మల్లేశం, నారాయణరెడ్డి, సుమిత్రరాథోడ్, కిరణ్‌కుమార్, మండల పార్టీఅధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీలు, నినాదాలతో వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలోని ఎనిమిది డివిజన్‌లలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యువకులు పెద్దఎత్తున ఆరెంజ్ కలర్ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ పురవీధులలో పర్యటించారు. అదేవిధంగా హనుమాన్, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు జోరుగా జరిగాయి. గాజులరామారంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. నిజాంపేట్‌లో అభయాంజనేయస్వామి దేవాలయంలో మాజీ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బాచుపల్లి, కౌసల్య కాలనీలోని శ్రీ వెంకట శివ రామాలయంలో మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఆ హనుమంతుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖఃసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు.

**నాగారం:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నాగారం మున్సిపాలిటీ పరిధిలో 14వ సంవత్సరం హనుమాన్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. నాగారం విలేజ్ బొడ్రాయి వద్ద ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్,విజమ్‌మహేష్,రవీందర్‌రెడ్డి, నరేష్, నాయకులు,పెద్ద ఎత్తున యువకులు ర్యాలీలో పాల్గొన్నారు.

**చర్లపల్లి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హెచ్‌సిఎల్ చౌరస్తా వద్ద శ్రీ విశ్వరూపా అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీ రామనుజ సేవా ట్రస్టు చైర్మన్ డాక్టర్ ధనంజయ్ ఆధ్వర్యంలో హనుమంత్ విజయోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం స్వామికి సుప్రభాతసేవతో ప్రారంభమై పంచామృత అభిషేకం,వస్త్రాలంకార చేశారు.అనంతరం భక్తులు హనుమాన్ చాలీసాను భక్తి పారవశ్యంతో గానం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు తదతరులు పాల్గొన్నారు.



**దుండిగల్‌లో:** కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని సూరారం న్యూ శివాలయ నగర్ లో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై. కాశి విశ్వనాథ్, బాలు, వినయ్, తేజ, మహేశ్వర్ రెడ్డి, స్వామి, అభి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు పలు హనుమాన్ దేవాలయాల్లో ఘనంగా జరిగాయి. భక్తుల కోలాహలం, ఊరేగింపులు, రామ, హనుమాన్ భక్తి గానాలాపనలతో వీధి వీధినా ప్రసాదాలు పంచుతూ ర్యాలీగా కదిలి వెళ్లారు. మండుటెండల కారణంగా పలు ప్రాంతాల్లోని ప్రధాన రహదార్ల పక్కన శిబిరాలు ఏర్పాటు చేసి బాటసారులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేసారు. మూడు గుళ్ల ప్రాంతం, ఓల్డ్ నేరేడ్‌మెట్, ఆంధ్రా బ్యాంకు ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ భక్తులకు మజ్జిగ పంపిణీ చేసారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని తాళ్లబస్తీలోని హనుమాన్ ఆలయంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.



**ఘట్‌కేసర్‌లో:** మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిగూడ హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్,విశ్వహిందు పరిషత్, బిజెపి సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో హనుమంతునికి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్, మాజీ రైతుసమన్వయ అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, హాజరై ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. శోభయాత్రకు నగర శివారు నలుమూలల నుండి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు హాజరయ్యారు. జై హనుమాన్ జైజై హనుమాన్ అంటూ భక్తులు యువకులు కాషాయం జెండాలతో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ కన్నుల పండుగగా ముందుకు సాగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా సిఐ పరుశురాం నేతృత్వంలో అడుగడుగున పరిశీలిస్తూ భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజ్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నా రు.

**శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో శ్రీసీతారామచంద్రస్వామి రథోత్సవంలో భాగంగా శనివారం తెల్లవారుజామున స్వామి వారిని ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతియేటా ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులందరు ఆటపాట, భజనలతో స్వామి వారి ముందు నాట్యాలు చేస్తు భక్తిలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్‌లు గుర్క కుమార్, కమతం కృష్ణారెడ్డి, మాజి ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## గురుకులానికి నలుగురు విద్యార్థులు ఎంపిక



ప్రజాపక్షం/నర్వ:నర్వ మండల పరిధిలోని రాయికోడ్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి గురుకుల పాఠశాలల కోసం ప్రవేశ పరీక్షలు రాసిన వారిలో 4 గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాయిల్ హెన్నా తెలిపారు. గురుకులాల్లో చేసివెందుకు ఎంపికైన వారిలో లతిక,నవత, అఖిల్, శ్రీహరి లు ఉన్నారని పేర్కొన్నారు. కష్టపడి చదివి గురుకులాల్లో సీటు సాధించేందుకు పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇంకా విద్యార్థులు ఉన్నత చదువుల చదివి జీవితం లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోపించారు. వారికి ఆశీస్సుల అందించారు. గురుకుల ఎంపిక కోసం విద్యార్థుల కు సహకారం అందించిన ఉపాధ్యాయులు రాధరాణి, నర్మద, కవి, వాలంటీర్లు నర్సింహా, వసీమ లను ఎంఈఓ రామకృష్ణ అభినందించారు.

## గ్రూపు-1పరీక్షలో సత్తా చాటిన నల్ల వీణ



ప్రజాపక్షం/ నారాయణపేట్: గ్రూపు 1పరీక్షల్లో నారాయణపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ నల్ల శ్రీనివాస్ వసుంధరల కుమార్తె నల్ల వీణ ఇటీవల విడుదలైన గ్రూపు1 ఫలితాల్లో 485.5 మార్కులను సాధించారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్।। కె. రాజ్ కుమార్ రెడ్డి. ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం వారి నివాసానికి తరలివెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం. సంతోష్, వీణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వరస్వామికి మహావ్యాస పూజలు



ప్రజాపక్షం/బిజినేపల్లి : వైభవంగా శనేశ్వరస్వామికి మహావ్యాస పూర్వక అష్టోత్తర శతకుంభ తిలతైలాభిషేక పూజలు శనివారం నిర్వహించినట్లు ఆలయ కమిటిచైర్మన్ గోపాల్‌రావు తెలిపారు. మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని శ్రీనందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు ఆలయచైర్మన్ చైర్మన్ గోపాల్‌రావు, కమిటిసభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్‌గవ్వమఠం విశ్వనాథశాస్త్రి వేద అర్చకబృందంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మొదటగా మహాగణపతి పూజప్రారంభించి శ్రీసార్థసప్తజేష్టమాతసమేత శనేశ్వరస్వామి వారికి వెయ్యి కుంభాలతో నువ్వులనూనెతో ప్రత్యేక అభిషేకపూజలు, మహావ్యాస పూర్వక అష్టోత్తర సహిత అభిషేకపూజలు అత్యంత వైభవంగా వేద అర్చకబృందంవారిచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటిసభ్యులు వీరశేఖర్, పుల్లయ్య, ప్రభాకరచారి, అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య, మల్లిఖార్జున్, గ్రామస్తులు, భక్తులు, ఆలయసిబ్బంది గోపాల్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## ''గావ్ చలో-బస్తీ చలో' కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన

ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని భారతీయ జనాతా పార్టీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ''గావ్ ఛలోబస్తీ ఛలో'' అభియాన్ లో భాగంగా గ్రామంలోని శివాజీ చైరస్తాలో బూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో బూత్ సభ్యులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ ర్యాలి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ భరత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బూత్ అధ్యక్షులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ రచ్చ బండ వద్ద ఉన్న మహిళలు, గ్రామ పెద్దలతో రచ్చబండ వద్ద ఉన్న మహిళలు, గ్రామ పెద్దలతో రచ్చ బండ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి. శాంతి కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన గాంవ్ ఛల్ం బస్తీ ఛలో కార్యక్రమం గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని శాంతకుమార్ తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి లైట్లు, ఇంటింటికి ఇచ్చే గ్యాస్ కనెక్షన్స్, రోడ్ల నిర్మాణం, ఉచిత ఎరువల వాడకం, ఫసల్ భీమా పథకం, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. భవిష్యత్ లో తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని భండారి శాంతికుమార్ స్పష్టం చేశారు. చివరికి గ్రామంలో ఉన్న అంగన్వాడీ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, కార్య దర్శి బుచ్చి రెడ్డి, మండల అధ్యక్షులు రామరెడ్డి, కార్యదర్శి గొడుగు ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి కందూర్ రమేష్, బూత్ సభ్యులు, గ్రామబీజేపీ కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆది దంపతుల కల్యాణం



ప్రజాపక్షం/కొత్తకోట: కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానంలో శనివారం పౌర్ణమి సందర్భంగా ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చైత్ర పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం చేశారు.

## అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ నర్వ: మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ జన్మదిన సందర్భంగా డాక్టర్।। వాకిటి శ్రీహరి ఆశీర్వదించి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నై సాగర్, డి. కృష్ణ రెడ్డి , నాగన్న , శ్రీనివాస్ రెడ్డి, డిసిసి జనర్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను నెరవేర్చాలి



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నికల హామీలను నెరవేర్చాలని, రైతు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ అన్నారు. శనివారం ప్రజా సంఘాల సంయుక్త సమావేశం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవనంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐకెఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ పూర్తిగా చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడిలోన్ల కింద ఇవ్వాలన్నారు. పిడుగుపడి చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42 శాతం బిసి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ యువకులకు యువ వికాసాన్ని ఏరాజకీయ జోక్యం లేకుండా పకడ్బందీగా మీసేవల ద్వారా ఆన్‌లైన్ సేవలు అంతరాయంలేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బికెఎంయు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేనేపల్లి రవీందర్, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మి పతి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, బిజ్జ శ్రీనివాసులు, ఎఐకెఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కృష్ణాజి, నాయకులు నిరంజన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుగ్గస్వామి, శివకృష్ణ, బాల పీర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక మహిళలకే

ప్రజాపక్షం/వీపనగండ్ల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషక పదార్థాలను పొందేందుకు అర్హులైన వారు తమ పేర్లను పోషణ ట్రాకర్ ఆప్ లో ఆన్‌లైన్‌లో ఇంటి వద్దనే నమోదు చేసుకునే విధానాన్ని శనివారం అంగన్‌వాడీ టీచర్లు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో లబ్దిదారులకు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. గర్భవతులు , బాలింతలు, కిషోర్ బాలికలు , అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పసి పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషక పదార్థాల నమోదుపై అవగాహన కల్పించినట్లు అంగన్‌వాడీ టీచర్లు సుగుణ బాయ్ , మహేశ్వరి, సువర్ణ, కమల, ఎల్లమ్మ, కృష్ణమ్మ, పారిజాత, చంద్రకళ, మాధవి, పలుస లక్ష్మీలు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు



ప్రజాపక్షం/బిజినేపల్లి:గతకొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన చాకలి సాయిలమ్మ శుక్రవారం రాత్రి మృతిచెందింది. చాకలి సాయిలమ్మ మృతివిషయం తెలుసుకున్న శెట్టి రాజేష్‌విష్ణువర్ధన్‌రెడ్డి అంత్యక్రియలకోసం తమవంతు సహాయంగా రూ.5వేల ఆర్థికసాయం చేశారు. ఈసందర్భంగా శెట్టిరాజేష్ మాట్లాడుతూ గ్రామంలో చాకలి సాయిలమ్మ అందరితో కలిసి మెలసి ఉండేదని అన్నారు. ఆమె మృతి గ్రామప్రజలకు తీరనిలోటన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఊశన్న, చాకలి శంకర్, కారుకొండ వెంకటేష్, వీరస్వామి, ఉప్పుగంటి సుదర్శన్, అంజి పాల్గొన్నారు.

## ఆటలతో మానసిక ఉల్లాసం

ప్రజాపక్షం/బిజినేపలి:ఆటలతో మానసిక ఉల్లాసమని శారీరకధృడత్వాన్ని పెంచుకోవచ్చని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జయకృష్ణ అన్నారు. శనివారం మండలస్థాయి క్రికెట్‌వాంటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటిలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవిందు, రామకృష్ణ పాల్గొని క్రికెట్ ఆటలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలద్వారా స్నేహభావంతోపాటు మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. గెలుపోటములు సహజమైనప్పటికి మంచి క్రీడాకారులుగా తయారుకావడానికి కిందిస్థాయి నుండి ఎదుగుతామని తెలిపారు. ఇటీవల గ్రామీణప్రాంతాలనుండి రాష్ట్ర జాతీయస్థాయిలో వివిధరకాల క్రీడలలో ఎంపికైనవారు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వెంకటేష్‌రెడ్డి, ప్రశాంత్, సంపత్, అభిలాష్, దేవేందర్, అజయ్, నరేష్, అమాన్ పాల్గొన్నారు.

# నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి: ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఆరుగురి కార్మికుల మృతదేహాల ఆచూకికై నిరంతర ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్‌లోతేటి తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలోగల ఎస్ఎల్‌బిసి సొరంగంలోపల జరిగిన ప్రమాదంలో చిక్కుకున్నవారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నట్లు సహాయకబృందాల ఉన్నతాధికారులతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ , ఏరోజుకారోజు చేపట్టాల్సిన చర్యలపై సహాయక చర్యలకు కావాల్సిన సామాగ్రిని , సిబ్బందిని సిద్ధంచేస్తూ, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న సమస్యలను అధిగమిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 22వతేది నుండి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక బృందాలు ప్రతిరోజు సహాయక చర్యలు చేపడుతున్నామని, నిరంతరాయంగా మట్టి తవ్వకాలు జరిపి కన్వేయర్ బెల్టుద్వారా మట్టిని టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు , టిబిఎం భాగాలను కటింగ్‌చేస్తూ లోకో ట్రైన్‌ద్వారా టన్నెల్ బయటికి చేరవేస్తున్నట్లు తెలిపారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకి తరలిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు మూడుషిఫ్టుల్లో సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటు సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీఅధికారులు, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్‌సింగ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి , సింగరేణిమైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి, దక్షిణమధ్యరైల్వే అధికారి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి

ప్రజాపక్షం/కల్వకుర్తి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్ లోగల శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 10నుండి 12వరకు మూడురోజులపాటు శ్రీలక్ష్మి హరిహర రుద్రహోమం, లక్షతమలపాత్ర అర్చన కార్యక్రమాలను దేవస్థానకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చివరిరోజైన శనివారం కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, రాష్ట్రఫుడ్ కమీషన్‌చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు వేర్వేరుగా ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఫుడ్‌కమీషన్ చైర్మన్‌లకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా అతిథులను దేవస్థాన కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పట్టణంలోని పురవీధులలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో వివిధపార్టీల నాయకులు, దేవస్థాన కమిటి సభ్యులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/నర్వ: మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచన విధానాన్ని అమలు పరుస్తూ నర్వ మండలంలోని సిపూర్ గ్రామంలో ఐకెపి సెంటర్, మండల మహిళా సమాఖ్య, సీపూర్ గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం, ఎమ్మెల్యే డాక్టర్।। వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిపూర్ చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న రైతులు ఈ కేంద్రంలో వడ్లు అమ్ముకోవాలని దళారుల కు అమ్మొద్దని ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుంది గత వానకాలం నర్వ మండలానికి నాలుగు కోట్ల బోనస్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నై సాగర్ డిసిసి జనరల్ సెక్రెటరీశ్రీనివాస్ రెడ్డి , వివేక్వర్ధన్ రెడ్డి , డిఆర్‌డిఏపిడి మొగులన్న, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కలవిత మండల్ మహిళా కార్యదర్శి మల్లేశ్వరి మహిళా సమైఖ్య కోశాధికారి సంతోష , ఏపిఎం వనిత కుమారి, సీసీ మాదేవప్ప బుక్ కీపర్ గోపాల్, ఎమ్మార్వో మాల్లారెడ్డి సింగ్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి జగన్మోహన్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామా అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్‌సి, ఎస్‌టీ, బిసి, మైనారిటీ, మహిళా, కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, అధ్యక్షులు, కార్యకర్తలు మహిళా సంఘాలు, హాజరయ్యారు.

## భక్తాంజనేయస్వామి నూతన విగ్రహాప్రతిష్ట



ప్రజాపక్షం/బిజినేపల్లి :శ్రీశ్రీశ్రీ సిరిసంపదల నూతన భక్తాంజనేయస్వామి దత్తాత్రేయ విగ్రహాప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డిని దేవస్థాన ఆలయకమిటిసభ్యులు మహేష్‌రెడ్డి ఆహ్వానించారు. మండలకేంద్రంలో నూతనంగా ప్రతిష్టించిన వినాయకుడు, దత్తాత్రేయస్వామి నవగ్రహాలు నాగదేవత ప్రతిష్టాపనులు నేడు జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి చిన్నారెడ్డి, మాజీ ఎంపిటిసిలు తిరుపతిరెడ్డి, బాలస్వామి, ఆంజనేయస్వామి, మాలధారణభక్తులు, కమిటిసభ్యులు సైదులు పాల్గొన్నారు.

# పేదల కడుపునింపేందుకే సన్నబియ్యం



కలెక్టర్ బదావత్‌సంతోష్

ప్రజాపక్షం/వంగూర్: పేదవాడి కడుపునింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపనులను పరిశీలించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన నాగనూరు లక్ష్మమ్మ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని రాష్ట్రవ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్‌రెడ్డితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళిమోహన్, ఎంపిడిఓ బ్రహ్మచారి, గ్రామస్తులు బొజ్జకృష్ణారెడ్డి, వేమారెడ్డి, పర్వతాలు, విజేందర్ పాల్గొన్నారు.

# ఆంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి: అందిరిపైనా ఆంజనేయ స్వామి కృపా కటాక్షం ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అప్పన్నపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆకాంక్షించారు. ఎంతో పురాతమైన ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వేద ఆశీర్వాదం ఆలయ అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు గుండా మనోహర్, శివశంకర్, రామాంజనేయులు, హరిబాబు, రామకృష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాపక్షం/పెబ్బేరు: పెబ్బేరు మున్సిపాల్టీలోని పదో వార్డుకు చెందిన రేగడ్డ కురుమూర్తి అనారోగ్యం బాగలేక మరణించడం జరిగింది. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా మేఘన భరోసా ఇచ్చే రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ , యుగంధర్ రెడ్డి, మోతే రాములు, ఎల్లస్వామి, రణధీర్ రెడ్డి, నిరంజన్ గౌడ్ అందజేశారు.



# ఘనంగా హనుమాన్ జయంతి



ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్: పట్టణంలోని కైలాసగుట్ట హనుమాన్‌దేవాలయం, హనుమాన్‌నగర్ లోని హనుమాన్ దేవాలయాల్లో ఆలయ కమిటిసభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమాలకు ఐక్యతఫౌండేషన్‌చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డిరాఘువేందర్‌రెడ్డి పాల్గొని పూజ కార్యక్రమాల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆలయ కమిటిసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమాల్లో మాజీ మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం, ఆలయ కమిటిచైర్మన్ చింతలవెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సైదులుయాదవ్, మల్లేష్‌యాదవ్, చందుముదిరాజ్, భగత్‌సింగ్, రామచందర్‌సింగ్, గణేష్, మహేష్ పాల్గొన్నారు.



**ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం: వంగూర్:** మండలపరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలోని రామాలయంలో శనివారం హనుమాన్‌జయంతి పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంటిమిట్ట ఆలయంలో జరిగే సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవ ముహూర్తానికి ఈఆలయంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు ముత్యాలగోవర్ధన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ముత్యాల లక్ష్మారెడ్డి దంపతులు జైసింహారెడ్డి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

